



అల్లూరి సీతారామరాజుకు నివాళి

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్

"అల్లూరి సీతారామరాజు" 128వ జయంతి సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ ఛైర్ పర్సన్ ఆనం అరుణమ్మ అల్లూరికి నివాళి నివాళులర్పించారు. శుక్రవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా ప్రజా పరిషత్ సీఈవో గారు అందరు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గుడ్లూరు : గుడ్లూరులోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ వై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు శుక్రవారంనిర్వహించారు సమాజంలో ఎంపిడిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



అల్లూరి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న జెడ్పి చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ

అమ్మా మీ అభివృద్ధి మా కొద్దు..!

-మా బిడ్డల జీవితాలు నాశనం చేయొద్దు..
- కరేడు రైతులు, ప్రజలు ఆగ్రహం
-క్షణ క్షణం ఉత్కంఠ..

" అమ్మా మీ అభివృద్ధి మా కొద్దు.... మా గ్రామం ఎప్పుడో అభివృద్ధి చెందింది.. ఇప్పుడు మీరేం అభివృద్ధి చేయాల్సిన అవసరం లేదు. ఒక ఎకరా కాదు కదా...ఒక్క సెంటు కూడా మా భూమి మీకు ఇవ్వం.... మా తాతలు, ముత్తాతలు నుంచి సంక్రమించిన భూమి మా బిడ్డలకు ఇస్తాం...ఇండోసోల్‌కు ఏం ఇవ్వం " అంటూ కరేడు రైతులు, మహిళలు అధికారులను నిలదీశారు. శుక్రవారం కరేడులో ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. . కందుకూరు సబ్ కలెక్టర్ టి. శ్రీ పూజిత అధ్యక్షత సభ ప్రారంభం కాగానే రైతులు, మహిళలు ఒక్కసారిగా తమ నిరసన తెలిపారు. సభలో ఉద్రికత నెలకొంది. ప్రతి క్షణమూ ఉత్కంఠగా సాగింది.కరేడులో పంచాయతీ పరిధిలో 18 ప్రాంతాల ప్రజలు ఇందులో పాల్గొన్నారు. మహిళలు శివమెత్తారు.ఓ దశలో పోలీసులకు, రైతులకు వాగ్వివాదం, తోపులాట జరిగింది. సభకు హాజరైన ప్రజలు, రైతులు ఏక వాక్య తీర్మానంగా " మా భూములు మీకు ఇవ్వం" అంటూ చెప్పారు. అధికారులు రైతుల నుంచి అర్జీలు సేకరించారు. ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని అధికారులు చెప్పారు.

ప్రజాశక్తి- ఉలవపాడు

కరేడు గ్రామంలో తీవ్ర ఉద్రికత్తల నడుమ ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. కందుకూరు సబ్ కలెక్టర్ అధ్యక్షతన కరేడు సచివాలయం వద్ద శుక్రవారం మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రారంభమైంది.ఇండో సోల్ ప్రాజెక్టు కోసం భూములు తీసుకుంటున్నామని, ఉద్యోగం, ఉపాధి లభిస్తుందని, అందరూ భూ సేకరణకు సహకరించాలని ఎస్‌డిసి రాజశేఖర్ ప్రకటించారు. కరేడు రైతులు ఒక్కసారిగా మా భూములు ఒక్క సెంట్ కూడా మీకు ఇవ్వం. ఈ సభ అవసరం లేదంటూ నినాదాలు చేశారు. పచ్చని పొలాల్లో ప్రాజెక్టులు ఎందుకు పెడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం పది అడుగుల్లోనే మంచినీరు పడుతుందని, ఇక్కడ అన్ని రకాల పంటల పండించుకుంటూ ప్రశాంతంగా జీవనం సాగిస్తున్నామని, మత్స్యకారులు చేపల వేట సాగిస్తున్నారని, ఎన్నో పోరాటాలు చేసి, ఎస్‌సి, ఎస్‌టి, కాలనీ ఏర్పాటు చేసుకుంటే ఇప్పుడు వచ్చి మా భూములు, ఇళ్లు మీకు కావాలంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రైతులు అధికారులపై శివమెత్తారు. సబ్ కలెక్టర్ పూజితాను ప్రశ్నల వర్షంతో ముంచెత్తారు... అభివృద్ధి కోసం పరిశ్రమలు పెడుతున్నాం అంటున్నారు. మా గ్రామం ఎప్పుడో అభివృద్ధి చెందింది మీ అభివృద్ధి మా గ్రామానికి వద్దు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పచ్చని పొలాల్లో పరిశ్రమలు పెట్టమని ఏ చట్టం చెప్పిందని నిలదీశారు. మా ప్రాణం పోయినా ఒక్క సెంటు భూమి మీకు ఇచ్చే ప్రశ్నే లేదని తేల్చి చెప్పారు. ఒక్కసారిగా సభలోని ప్రజలు , రైతులు ముక్త కంఠంతో మా భూములు ఇవ్వం. " ఇండోసోల్ వద్దు. మా భూములే మాకు ముద్దు" అంటూ నిలదీశారు. ఏం జరుగుతుందో అర్థం కాలేదు. ఒక దశలో పోలీసులు రైతులను నివారించే ప్రయత్నం చేయగా రైతులు వాగ్వివాదానికి దిగారు. ఒక వ్యక్తి భూసేకరణకు అనుకూలంగా మాట్లాడడంతో ప్రజలు ఆగ్రహంతో ఊగిపోయారు. నీవు ఎవరంటూ దాడిచేశారు. పోలీసులు, రైతుల మధ్య కొద్ది సేపు తోపులాట జరిగింది. సభ జరిగినంత సేపు మా భూములు ఇవ్వం, ఇక్కడ నుంచి వెళ్లండి అంటూ నినదిస్తూనే ఉన్నారు.



అధికారులను ప్రశ్నిస్తున్న కార్మిక నాయకుడు కె అజయ్‌కుమార్

ఎన్ని పరిశ్రమలు పెట్టి.. ఎన్ని ఉద్యోగాలిచ్చారు..?

కరేడులో ఉద్యోగం, ఉపాధి కోసం ఇండోసోల్ పరిశ్రమ పెడుతున్నామని చెబుతున్నారని, ఇప్పటికే ప్రభుత్వం తీసుకున్న భూముల్లో ఎన్ని పరిశ్రమలు పెట్టి, ఎంత మందికి ఉద్యోగాలిచ్చారో చెప్పాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. అజయ్‌కుమార్ అధికారులను ప్రశ్నిం చారు., ఉమ్మడి నెల్లూరు జిల్లాల్లో సుమారు 35 వేల ఎకరాలు ఖాళీగా ఉన్నాయని, కృష్ణప ట్నంలోనూ ఆరు వేల ఎకరాలు ఖాళీగా ఉందని, అక్కడే పెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కేవలం రియల్ ఏస్టేట్ వ్యాపారం కోసమే కరేడు భూములు తీసుకుంటున్నారన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.పుల్లయ్య, మాల్యాద్రి, నాయకులు పద్మ, తోపాటు రైతులు అజిత్‌రెడ్డి, జాలిరెడ్డి, పరంధామిరెడ్డి, మధురెడ్డి, సుబ్బిరామిరెడ్డితోపాటు సిపిఎం, సిపిఐ, వైసిపి, ఆప్, కాంగ్రెస్, నాయకులు ప్రజా సంఘాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆద్యాంతం ఉద్రికత్త నడుమ సభ సాగడంతో సబ్ కలెక్టర్ పూజిత రైతుకు నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. రైతులు తమ అభిప్రాయాలు చెబితే ప్రభుత్వానికి తెలియజేస్తామని చెప్పడంతో రైతులు శాంతించారు. అనంతరం రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు. గ్రామ సభ అనంతరం సబ్ కలెక్టర్ అజెండాలో రాసిన దానిని నాయకులు తప్పు పట్టారు. కరేడు గ్రామంలో 16 వేల మంది ఉన్నారని, రెండు వేల మంది సభకు వచ్చారని, అంటూ రికార్డు చేయడంపై నాయకులు, రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏక వాక్య తీర్మానంతో మా భూములు ఇవ్వం అనే అంశం రాయాలని నినదించారు. అనంతరం అందరి అర్జీలు తీసుకొని ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని సబ్ కలెక్టర్ హామీ ఇచ్చారు. సభలో ఎంఎల్‌సి తూమాటి మాధవరావు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ శ్రీ పూజిత

క్షణక్షణం ఉత్కంఠ...!

కరేడులో క్షణ క్షణం ఉత్కంఠ నెలకొంది. కరేడు ప్రజాభిప్రాయసేకరణ సభకు పోలీసులు భారీగా తరలివచ్చారు. కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో సబ్ కలెక్టర్ శ్రీపూజిత హాజరయ్యారు. ఇతర రాజకీయ పార్టీలు , ప్రజా సంఘాలను సభ వద్దకు రాకుండా పోలీసులు అడ్డుకున్నారు. కాంగ్రెస్ నాయకుల సంజయ్, మల్లికార్జునరెడ్డి, నరేష్ కండువాలతో రాగ డిఎస్‌పి అడ్డుకొని అక్కడ నుంచి పంపేశారు. సిపిఎం, సిపిఐ, ఆఫ్, వైసిపి, నాయకులతోపాటు ప్రజా సంఘాల నాయకులు సభ వద్దకు వచ్చారు. నాయకులు , రైతులు అడిగిన ప్రశ్నలకు అధికారుల వద్ద సమాధానం దొరకలేదు. రియల్ ఏస్టేట్ వ్యాపారం కోసమే భూ సేకరణ చేస్తున్నాంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మా ప్రాణాలు పోయినా మీకు భూములు ఇవ్వం అంటూ తెగేసి చెప్పారు. సబ్ కలెక్టర్ ఎంత సర్దుబాటు చేసినా రైతులు వెనక్కితగ్గలేదు. మా శవాలపై ప్యాక్టరీ పెట్టాల్సి వస్తుందంటూ హెచ్చరించారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్

రొట్టెల పండుగ నిర్వహణకు సంబంధించి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగ కుండా పటిష్టమైన ఏర్పాటు చేయాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ కే.కార్తిక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక బారాషహీద్ దర్గా వద్ద సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. అధికారులు విధిగా 24/7 విధులు నిర్వహించేలా సిబ్బందిని నియ మించాలని, సదరు వివరాలను అందరు జిల్లా అధికారులకు తెలియచేయాలన్నారు. మౌలిక వసతుల కల్పన విషయం లో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఫూట్ల నిర్వహణలో అలసత్వం వహించకూడదని అన్నారు. సి.సి.టి.వి.లు అవసరం మైనన్ని ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలన్నారు. పబ్లిక్ అనౌన్స్ సిస్టం ఏర్పాటు చేయాలని. పార్కింగ్ ప్రదేశాలు త్వరిత గతిన ఏర్పాటు చేయాలన్నారు.



మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ కార్తిక్

రొట్టెల పండుగ ఏర్పాట్లు పూర్తి చేయండి

రేపటి నుంచి రొట్టెల పండుగ ప్రారంభమవుతున్న సందర్భంగా ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. బారాషహీద్ దర్గాలో జరుగుతున్న రొట్టెల పండుగ ఏర్పాట్లను అధికారులతో కలిసి కమిషనర్ శుక్రవారం పరిశీలించారు.

ప్రజలకు మెరుగైన సేవలు : ఎస్‌పి

ప్రజాశక్తి- నెల్లూరు :పోలీసు వ్యవస్థ ప్రజలకు మరింత చేరువ కావడమే తమ ప్రధాన లక్ష్యమని ఎస్‌పి జి.కృష్ణకాంత్ పేర్కొన్నారు.శుక్రవారం నగరంలోని ఉమేష్‌చంద్రా కాన్ఫరెన్స్ హాల్‌లో రూ. కోటి విలువ చేసే సెల్‌ఫోన్లను చేధించి పోగొట్టుకున్న బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్‌పి మీడియాతో మాట్లాడుతూ మొబైల్ హంట్ సేవల ద్వారా ప్రజల విశ్వాసాన్ని చూరగొని సేవలందిస్తున్నామని. ఇప్పటి వరకు 8 విడతలల్లో రూ. 4 కోట్ల విలువ చేసే 3,900 సెల్‌ఫోన్‌లను బాధితులకు అందజేశామన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రూ. 6 లక్షల విలువ చేసే 60 మొబైల్ ఫోన్లు బాధితులకు అందజేశామన్నారు.పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను గుర్తించడంలో ప్రతిభను కనపరుస్తున్న సైబర్ క్రైమ్ అనాలసిస్ బృందాన్ని, స్టేషన్ సిబ్బందిని ఎస్‌పి అభినందించారు.

విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్' అనే అంశంపై విద్యార్థులకు అవగాహన శుక్రవారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో కళాశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నూతన వినూత్న ఆవిష్కరణలు, ఆలోచనలు యువత నుంచి రాబట్టడం కోసం ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. విద్యార్థులు గ్రూపులుగా ఏర్పడి, పోర్టల్‌లో నమోదు చేసుకొని తమ యొక్క సజనాత్మకమైన ఆలోచనలను అందులో నమోదు చేయాలి. ఆ విధంగా నమోదు చేసిన ఆలోచనలలో, ఆచరణాత్మకమైన వాటికి ,వినూత్నమైన వాటిని ఆర్థిక సహాయం చేయడంతో పాటు, వాటిని అమలుపరచుటకు కూడా ఈ సంస్థ సహకారం అందిస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవికుమార్ తెలిపారు. సజనాత్మకమైన ఆలోచనను వెలికితీయటానికి ఈ కార్యక్రమం ప్రారంభించారని ప్రిన్సిపాల్ తెలిపారు. 'యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్', కళాశాల కో– ఆర్డినేటర్లు డాక్టర్ పి రాజగోపాల్, కే నరేష్ రాజా ఉన్నారు.

'పూరిమెట్ల'కు సన్మానం

ప్రజాశక్తి - లింగసముద్రం : మండల టిడిపి అధ్యక్షులుగా ఎంపికైన పూరిమిట్ల గురునాథంను అంబేద్కర్ నగర్ కు చెందిన పులి వెంకటేశ్వర్లు, పలువురు టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు.శుక్రవారం ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకను నిర్వహించిన అనంతరం గురునాథం ను శాలువాతో సత్కరించారు. అదేవిధంగా లింగసముద్రం గ్రామ టిడిపి అధ్యక్షులు గాలికి ప్రసాద్ ను కూడా సన్మానించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



గురునాథంను సన్మానిస్తున్న నాయకులు

గోడ గడియారం బహూకరణ

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరులోని మండల పరిషత్ కార్యాలయానికి జనసేన ఆధ్వర్యంలో సైనిశెట్టి గిరి గోడ గడియారాన్ని ఎంపిడిఒ వై వెంకటేశ్వరరావుకు శుక్రవారం అందజేశారు.ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు సందర్భంగా జనసేన నిర్ణయం మేరకు బుడగడియారాన్ని అందజేస్తున్నట్లు జనసేన నాయకులు తెలిపారు.

సమ్మె నోటీసు అందజేత

ప్రజాశక్తి -నెల్లూరు : ఈనెల 9న జరిగే దేశ వ్యాపిత సమ్మెలో భాగంగా ఏసి కూరగాయల మార్కెట్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏవోకి సిఐటియు రూరల్ కమిటీ ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేశారు. ఎసి సుబ్బారెడ్డి కూరగాయల మార్కెట్ , కోనేరు మార్కెట్లో ఉండే వ్యాపారస్తులు, చిరు వ్యాపారాలు, కార్మికులు, హమాలీలు జులై 9న జరిగే సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సిఐటియు రూరల్ కార్యదర్శి కె. పెంచల నరసయ్య, నాయకులు ఎం.సుధాకర్, శ్రీనివాసులు రెడ్డి, సురేష్, మోహన్, రమణయ్య ఉన్నారు.

ద్విచక్ర వాహనాలు పంపిణీ

ప్రజాశక్తి-నెల్లూరు : పోలీసు శాఖ ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకొచ్చే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలకు ఇటీవల మంజూరు చేసిన ద్విచక్ర వాహనాలను డిజిపి కార్యాలయం జిల్లాకు 20 ద్విచక్రవాహనాలను కేటాయించింది. ఈ వాహనాలను ఎస్‌పి జి.కృష్ణకాంత్ ట్రాఫిక్, నగర, రూరల్, ఆత్మకూరు, కావలి, కందుకూరు సబ్‌డివిజన్‌లకు కేటాయించి పంపిణీ చేశారు. ఈ వాహనాల ద్వారా ట్రాఫిక్ నియంత్రణకు మరింత తోడ్పాటు అందిస్తాయని, పోలీసు సిబ్బంది పగలు, రాత్రి గస్తీ తిరిగేందుకు, అవసరమైన సమయాల్లో సంఘటనా స్థలాలకు త్వరగా చేరేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. అడిషనల్ ఎస్‌పి సిహెచ్ సౌజన్య, నగర డిఎస్‌పి పి.సింధుప్రియ, రూరల్ డిఎస్‌పి ఘట్టమనేని శ్రీని వాసరావు, ఏఆర్ డిఎస్‌పి.చంద్రమోహన్, నగర సిఐలు, ఆర్ఐలు ఉన్నారు.

బస్సు డ్రైవర్లకు అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు ప్రాంతీ య రవాణాశాఖ అధికారి టి వి ఎన్ లక్ష్మి ఆధ్వర్యంలో కందుకూరు మోటార్ వాహనముల తనిఖీ అధికారి జె అనిల్ కుమార్ పాఠ శాలలు, కళాశాల బస్సులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నిబంధనలను అతిక్రమించి నడుతున్న మూడు బస్సులకు జరిమానాలు విధించి నటుమ్లు తెలిపారు. ఇన్సూరెన్స్, పొల్యూషన్ ధ్రువపత్రాలు చెల్లుబాటులో ఉండేవిధంగా చూసుకోవాలని, అనుభవం ఉన్న డ్రైవర్లును వాహనాలను నడపాలని, ప్రతి బస్సులో అటెండెంట్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు.



మిల్లు రామయ్య నుంచి.. అమెరికా డాక్టరేట్ వరకూ..!

మొన్న మిల్లు రామయ్య ...నిన్న ఈనాడు రామయ్య... నేడు డాక్టర్ రామయ్య... ఇది నేటి ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ కరస్పాండెంట్ కంచర్ల రామయ్య నేపథ్యం. "కష్టేఫలి" అనే నానుడికి అసలైన నిర్వచనంగా రామయ్య జీవితం కనిపిస్తుంది. పుట్టింది కందుకూరు నియోజకవర్గంలోని వలేటివారిపాలెం మండలం, అత్తింటి వారి పాలెం లోని సాధారణ రైతు కుటుంబం. ధృడ సంకల్పం... మొక్కవోని దీక్ష ఇతని ఎదుగుదలకు ఆలంబన అయ్యాయి. అసలు పేరు "కంచర్ల రామయ్య "అయినప్పటికీ ఈనాడు రామయ్య గానే జిల్లా ప్రజలకు సుపరిచితులు. ఈనాడు సంస్థతో ఆయన అనుబంధం రెండు దశాబ్దాలకు పైనే సాగింది.

ప్రజాశక్తి-కందుకూరు

పత్రికా రంగంలోకి

1973–74లో కందుకూరులో డిగ్రీ పూర్తి చేశారు. డిగ్రీ పూర్తయిన ఏడాదికే కందుకూరులో ఆయిల్ మిల్లు ప్రారంభించారు. అనతి కాలంలోనే మిల్లు లాభాల బాట పట్టింది. ఆర్నెల్లకే కొబ్బరి నూనె తీసే ప్రక్రియకు శ్రీకారం పలికారు. ఒంగోలు ప్రాంత వినియోగదారులను ఆకర్షించారు. రామయ్య 1978లో తొలిసారి పత్రికా రంగంలోకి అడుగు పెట్టారు. కందుకూరు ఆంధ్రజ్యోతి ఏజెన్సీ తీసుకున్నారు. ఏడాది నిండకముందే ఏజెన్సీ మానుకున్నారు. అదే సమయంలో 1978 చివరలో విజయవాడలో ఈనాడు ఎడిషన్ ప్రారంభమైంది. ఆ సందర్భంగా కందుకూరు ఈనాడు ఏజెన్సీ తీసుకున్నారు. ఏజెంటు, పేపర్ బాయ్ కూడా ఆయనే. అలా ప్రారంభమైన పత్రిక రంగ ప్రస్థానం కందుకూరి విలేకరిగా, జిల్లా స్టాఫ్ రిపోర్టర్గా, హైదరాబాదులో బ్యూరో ఇన్‌ఛార్జి వరకు సాగింది.

స్టాఫ్ రిపోర్టర్ గా

1982లో ఒంగోలులో స్టాపర్ గా ఉన్న అంకబాబు బదిలీతో రామయ్యకు ఉద్యోగోన్నతి లభించింది. ఈనాడు జిల్లా స్టాఫర్ గా మంచి కీర్తి ప్రతిష్టలు సాధించారు. రామయ్య కలం చాలా శక్తివంతమైనది. తప్పులుంటే ఎంతటి వారినైనా వదలకుండా తన కలంతో చీల్చి చెండాడేవారు. ఆ నిక్కచ్చి తత్వమే జిల్లాలో ఇప్పటికీ డైనమిక్ కలెక్టర్ గా గుర్తుండి పోయిన లోక్‌సత్తా వ్యవస్థాపకులు డాక్టర్ ఎన్. జయప్రకాశ్ నారాయణకు రామయ్యను సన్నిహితం చేసింది.

బ్యూరో ఇన్‌ఛార్జిగా..

రామయ్య 1991లో ఒంగోలు నుంచి హైదరాబాదుకు బదిలీ అయ్యారు. హైదరాబాదులో తొలుత వ్యవసాయం, ఆ తరువాత రాజకీయరంగం విభాగాలలోను జనరల్ రిపోర్టింగ్‌లో పనిచేశారు. రాజకీయ విశ్లేషణలను ఆయన అంచనాలు వాస్తవికతకు దర్పణం పట్టేవి. అందువలనే హైదరాబాదులో జర్నలిస్టుగా అనతి కాలంలోనే గుర్తింపు పొందారు .నాలుగేళ్ల పాటు అక్కడ పనిచేశారు.

రాజకీయాల వైపు..

ఆ సమయంలోనే రామయ్య దృష్టి రాజకీయాల వైపు మళ్లింది. అప్పటికే నేటి పర్చురూ ఎంఎల్ఎ డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు తో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండడంతో పాటు చిన్నతనం నుంచి కీర్తిశేషులు ఎన్టీ రామారావు అభిమాని కావడంతో తెలుగుదేశం పార్టీ రాజకీయాల వైపు ఆకర్షితులయ్యారు. ఎన్టీఆర్ గ్రీన్ సిగ్నల్ తో ఈనాడుకు రాజీనామా చేశారు. 1994లో ఎన్నికలలో పోటీకి సన్నద్ధం అయ్యారు. కాలం కలిసి రాలేదు. నాటి పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరించిన ఎన్టీఆర్ రామయ్య ఒక అవకాశం ఇవ్వలేకపోయారు. ఆ తర్వాత 1995లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లోను కందుకూరు మున్సిపాలిటీ చైర్మన్ పోటీకి పార్టీ టికెట్ ఇచ్చినా స్థానిక పరిస్థితులు అనుకూలిం చకపోవడంతో పోటీకి దూరంగా ఉండిపోయారు. అంతే ఒక్కసారిగా రామయ్య జీవితంలో శూన్యం నెలకొంది. డాక్టర్ దగ్గుబాటి తో పయనించాలన్న దఢ నిర్ణయానికి వచ్చి, ఆయనతో ఎన్టీఆర్ తెలుగుదేశం లోకి ,ఆ తరువాత అన్న టిడిపిలోకి ,బిజెపిలోకి వెళ్లారు. పరిస్థితులు అనుకూ లించలేదు. అదే సమయంలో సరి కొత్త సమస్య ఎదురైంది. స్నేహం కోసం ప్రాణమిచ్చే రామయ్య ఒక మిత్రుని కోసం తన ఆస్తిని బ్యాంకులో హామీ ఉంచారు. సకాలంలో ఆ మిత్రుడు బ్యాంకు రుణం చెల్లించక పోవడంతో సమస్య పెరిగింది. పిల్లలు ఉన్నత చదువులు చదువుతున్న దశ.. ఇటు ఉద్యోగం లేదు.. అటు రాజ కీయంగా కలసి రాలేదు.. ఇంకోవైపు బ్యాంకు సమస్య. రామయ్య మానసికంగా తీవ్ర ఆందోళనకు గురయ్యారు. చిన్నతనం నుంచి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగే రామయ్య నాటి సంధి కాలంలోనూ ఆత్మ విశ్వాసంతో సమస్యలను అధిగమించారు.



రాష్ట్ర గవర్నర్ నరసింహన్‌తో ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న డాక్టర్ కంచర్ల రామయ్య (ఫైల్)

ఇంజనీరింగ్ కాలేజీ

ఆ సమయంలోనే ఇంజనీరింగ్ కాలేజీ ఆలోచన పుట్టింది. ఆప్త మిత్రులైన రంగమన్నార్ ,సుబ్బయ్యల తోడ్పాటుతో ఆలోచనకు రూపకల్పన చేశారు. అక్కడా సమస్యలు ఎదురయ్యాయి. రామయ్య చెదరని ఆత్మవిశ్వాసంతో జర్నలిస్టుగా ఏర్పరచుకున్న పరిచయాలను వినియోగించుకొని విజయం సాధించారు. కందుకూరుకు కలల పంటగా మిగిలిన ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీని ప్రారంభించారు .నాలుగేళ్ల పాటు రామయ్య కాలేజీకి అంకితమై చేసిన కృషి ఫలించి నేడు ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ కి రాష్ట్రస్థాయిలో గుర్తింపు లభించింది .అంతేగాక అమెరికాలోని కాస్మోపాలిటన్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొంది కందుకూరుకే వన్నెతెచ్చారు. ఇలా సాగిన ఈనాడు.. కాదు.. కాదు... డాక్టర్ రామయ్య జీవిత గమనాన్ని గమనించిన వారంతా రామయ్యను కష్టేఫలికి నిర్వచనం గా కొనియాడుతుంటారు.



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతులు మీదుగా ఉగాది పురస్కారం అందుకుంటున్న డాక్టర్ల కంచర్ల రామయ్య

విద్యార్థి ఆత్మహత్య ఘటనపై సమగ్ర దర్యాప్తు నిర్వహించాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-నెల్లూరు : రూరల్ ప్రాంతంలోని ధనలక్ష్మి పురం వద్ద ఉన్న విశ్వసాయి జూనియర్ కళాశాలలో బుధవారం రోజు జరిగిన సాయి రేవంత్ ఆత్మహత్య ఘటనపై సంపూర్ణ దర్యాప్తు నిర్వహించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం బాలాజీ నగర్ లోని డాక్టరు రామచంద్ర రెడ్డి భవన్ లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వెన్ను.నరేంద్ర మాట్లాడుతూ విద్యార్థి ఆత్మహత్యపై తల్లితండ్రులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో పోలీసులు విచారణ చేపట్టి విద్యార్థి ఆత్మహత్య వెనక ఉన్నటువంటి నిజానిజాలను బయటపెట్టాలన్నారు. ఆర్.ఐ.ఒ వెంటనే ఈ యొక్క ఘటనపై వెంటనే స్పందించాలన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు విక్రమ్, దేవేంద్ర, నాని యగ్నేష్, లోకేష్,బాబి ఉన్నారు.



సార్వత్రిక సమ్మె స్టిక్కర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి -నెల్లూరు : జులై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆటో కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమ్మె స్టిక్కర్స్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.జిల్లా ఆటో కార్మిక సంఘం (సిఐటియు) రూరల్ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ మన్సూర్ భవన్, వేదయపాలెంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఆటో కార్మిక సంఘం నాయకులు సమ్మె స్టిక్కర్స్ ని ఆవిష్కరించారు. ఆటో కార్మిక సంఘం రూరల్ అధ్యక్ష కార్యదర్శులు కటకం పెంచలయ్య, డి లవన్ కుమార్ మాట్లాడుతూ ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ,ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని, ఈ చలానాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సార్వత్రిక సమ్మెలో రూరల్ పరిధిలో ఉన్న ఆటో కార్మికులందరూ టైర్ బంద్ చేసి సమ్మెలో పాల్గొనాలని కోరారు. సిఐటియు రూరల్ అధ్యక్ష కార్యదర్శులు కొండా ప్రసాద్, కే. పెంచల నర్సయ్య నాయకులు ఎం. సుధాకర్, పులిమి నరసింహారెడ్డి, కే. సతీష్, షాన్వాస్, కే. కోటేశ్వరరావు, జావీద్, సుబ్రమణ్యం, ఎస్.కె హమీద్, ముని పాల్గొన్నారు.



సీతా రావమ్మకు నివాళి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ముద్వా సీతారామమ్మ ఐదోవ వర్ధంతి సభ స్థానిక సుందరయ్య విజ్ఞాన భవన్ నందు శుక్రవారం జరిగింది. ఈ సభకు డి రామ్మూర్తి అధ్యక్షత వహించారు. ఐద్వా పట్టణ కార్యదర్శి ఎస్.కె మల్లికపూలమాల వేసి నివాళులర్పించారు. ఐద్వా జిల్లా నాయకులు ఎస్.కె మున్వర్ సుల్తానా మాట్లాడుతూ ముద్వా సీతారామమ్మ కందుకూరు పట్టణ ప్రథమ ఐద్వా కార్యదర్శిగా పనిచేశారని వారు ప్రారంభించిన ఐద్వా పట్టణ వ్యాప్తంగా విస్తరించిందని సమస్యల్లో ఉన్న మహిళలకు అండగా నిలబడుతుందని తెలిపారు .ఐద్వా పట్టణ అధ్యక్షులు ఏం పద్మ మాట్లాడుతూ సీతారామమ్మ గారు ప్రారంభించిన మహిళా సంఘం సమస్యల్లో ఉన్న మహిళలకు అండగా నిలబడుతుందని వారి ఆశయాలను ముందుకు తీసుకునే కర్తవ్యం ముందుందన్నారు. డిఎం రాయుడు ,సుందరయ్య నగర్ ఐద్వా కార్యదర్శి ఎస్కె షాహిదా,ఎ శ్రీనివాసులు ఉన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు జిల్లా పరిషత్ బాయ్స్ స్కూల్లో 1973–74 సంవత్సరం 10 వ తరగతిచదివిన పూర్వ విద్యార్థులు ప్రతి ఏడాది 10 వ తరగతి లో ప్రథమ, ద్వితీయ మార్కులు వచ్చిన వారికి ప్రోత్సహ బహుమతులు ఇచ్చే ఆనవాయితీ ప్రకారం ఈ సంవత్సరం కూడా మిత్ర బృందం విద్యార్థులకు ప్రోత్సహ బహుమతులను శుక్రవారం ప్రదానం చేశారు. పూర్వ విద్యార్థులు మంచిరాజు మురళీ, షేక్ సంధాని, ముచ్చెలి ఉమామహేశ్వరరావు,ఉప్పుటూరి వర ప్రసాద్, దామర్ల శ్రీనివాసరావు, ముప్పూరి. సూర్యనారాయణ ఉన్నారు.

నట్టల నివారణ మందు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు :నట్టల నివారణ కార్యక్రమం కందుకూరు మండలం కొండముడుసుపాలెం గ్రామములో జరిగినది. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పొడపాటి. మహేష్, గ్రామ సర్పంచ్ ప్రతినిధి తుమ్మా. మాల్యాద్రి పాల్గొని ప్రారంభించారు. కందుకూరు ఏరియా పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ జె. చంద్రమోహన్ పాల్గొని డెవర్మింగ్ మందులు ఎన్నిసార్లు తాపించుకోవాలి మందులు వలన కలిగే ప్రయోజనాలను సన్న జీవాల రైతులకు అవగాహనా కల్పించారు. మండల పశు వైద్యులు డాక్టర్ యస్. సుధాకర్, రైతు సేవా కేంద్రం పశు వైద్య సహాయకులు శోభన్ బాబు, దామ. ప్రసాద్ ఉన్నారు.

ఘనంగా 'ఇంటూరి' జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు : ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో గ్రామాల్లో వాడవాడల పార్టీ నాయకులు అభిమానులు ఘనంగా నిర్వహించారు. గత రాత్రి జులై 3వ తేదీన టిడిపి నాయకుడు సోమినేని రవీంద్ర, తలతోటి మస్తాన్ ఆధ్వర్యంలో పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రాత్రి 12 గంటలకు పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటూరి అభిమానుల సమక్షంలో భారీ కేక్ ను కట్ చేసి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఉదయం పుట్టినరోజు సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ అంకమ్మ తల్లి ఆలయం వద్ద పార్టీ నాయకులు కొడాలి కోటేశ్వరరావు, పిడికిటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అమ్మవారి గుడిలో అభిషేకం, పట్టణంలోని తూర్పు కమ్మపాలెంలో బంగారమ్మ తల్లి ఆలయంలో 17వ వార్డు నాయకులు పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం పట్టణంలోని వెంకటనారాయణ బజార్ లో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ వద్ద ఏర్పాటుచేసిన కేకును పార్టీ నాయకులు అభిమానులు సమక్షంలో కేకును పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు కట్ చేసి ఎమ్మెల్యేకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ అధ్యక్షుడు,ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్లో మూడు పూటలా ప్రజలకు ఉచిత బోజన సదుపాయాన్ని ఏర్పాటు చేశారు.కందుకూరు పట్టణ టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన భారీ కేకును పట్టణ ,కందుకూరు మండల పార్టీ నాయకులు, తెలుగు మహిళలు కార్యకర్తల సమక్షంలో కట్ చేశారు.అనంతరం మహిళలకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని పార్టీ నాయకులు కార్యకర్తలు సమక్షంలో మహిళలకు అందజేశార



కందుకూరులో కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు, ఇంటూరి అభిమానులు

ప్రజాశక్తి - లింగసముద్రం : లింగసముద్రం, కోటయ్య సమాధి సెంటర్లో మండల టిడిపి అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం ఆధ్వర్యంలో ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు 49వ జన్మదిన వేడుకను ఘనంగా శుక్రవారం నిర్వహించారు. భారీ కేకును ఏర్పాటు చేసి బాణాసంచాలు పేలుస్తూ తెలుగుదేశం పార్టీ నాయకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వీట్లు పంచారు. తెలుగుదేశం నాయకులు నాయబ్ రసూల్, అడపా రంగయ్య,పూరిమిట్ల బాలకోటయ్య,రాజారపు మాలకొండయ్య, పూరిమిట్ల మాల్యాద్రి, గాలంకి ప్రసాద్,మండల తెలుగు యువత అధ్యక్షులు జంపాల శివప్రసాద్, జనసేన నాయకులు శ్రీనివాసులు, ఉట్లపల్లి మాధవ,కూరపాటి భాస్కర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వలేటివారిపాలెం : వలేటివారిపాలెం టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు బర్తడే వేడుకలను టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మి నరసింహతో పాటు పలువురు టిడిపి నాయకులు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు మాదాల లక్ష్మీ నరసింహ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తుందని తెలిపారు పేదల సంక్షేమం కోసం ఎన్నికల హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని ఆయన సూచించారు గ్రామాలలో టిడిపి నాయకులు మధ్య ఏర్పడిన చిన్న చిన్న విభేదాలను పక్కనపెట్టి అందరూ కలిసికట్టుగా పని చేయాలని సూచించారు మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహ వలేటి మధు గుత్తా మహేశ్వరరావు అంజయ్య కాకుమాని ఆంజనేయులు చెరువుపల్లి మాల్యాద్రి ప్రగడ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



విద్యాదాత దొడ్ల రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-కావలి

విశ్వోదయ విద్యాసంస్థల వ్యవస్థాపకులు, విద్యాదాత దొడ్ల రామచంద్రారెడ్డి కొన్ని లక్షల మందికి విద్యదానం చేసి వారి జీవితాలకు సార్థకతను చేకూర్చారని ప్రముఖ వైద్యులు, కావలి రెడ్‌క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ పేర్కొన్నారు. శుక్రవారం రెడ్‌క్రాస్ తలసేమియా డే కేర్ సెంటర్‌లో డి.ఆర్. జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, వైద్యులు, రెడ్‌క్రాస్ సభ్యులు పాల్గొని డిఆర్ చిత్రపటానికి పూలమాల సమర్పించి, నివాళులర్పించారు. కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్, ప్రముఖ సివిల్ ఇంజనీర్ అలహరి శ్రీనివాస కుమార్, డాక్టర్ కె.మాధవరెడ్డి మాట్లాడారు. అనంతరం చికిత్స పొందుతున్న బాలలకు పండ్లను, పౌష్టికాహారం అందజేశారు. కార్యక్రమంలో తలసేమియా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ పాముర్ శ్రీధర్, డాక్టర్ రమ్య, రోటరీ క్లబ్ అధ్యక్షులు ఏ రమేష్ రెడ్డి, ఐఎంఎ ప్రతినిధి డాక్టర్ నకినిపల్లి, రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ కె హరినారాయణ రెడ్డి, కోశాధికారి ఆరికట్ల మధుసూదన్ రావు, పాలకమండలి సభ్యులు ఒరుగంటి వెంకటేశ్వర్లు, జిల్లా రెడ్‌క్రాస్ పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరి రెడ్డి, రెడ్‌క్రాస్ రక్తకేంద్రం, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : విద్యాదాత డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి (విశ్వోదయ విద్యా సంస్థల వ్యవస్థాపకులు 'డి.ఆర్.') అని పలువురు కొనియాడారు. ఆయన జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం డాక్టర్ రామ్‌సెంటర్, విశ్వోదయ ఆధ్వర్యంలో కావలి జొన్నాయిగుంటలోని మూడు అంగన్‌వాడీ కేంద్రాలు గాయత్రి నగర్, జొన్నాయిగుంట,ఆ స్టాం పేట సంయుక్త కేంద్రాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ రామ్‌సెంటర్ డైరెక్టర్ కొనం తాతిరెడ్డి, రామ్ సెంటర్ సభ్యుడు జవహర్ భారతి కాలేజ్ డి.డి డాక్టర్ పి.ప్రసాద్ రెడ్డి, లోకేటెలానిక్ సభ్యుడు ఎం.మాలకొండారెడ్డి, మూడు అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు అరుణ, శ్యామల, మంజుల, సచివాలయం కార్యదర్శులు శైలజ, పవనికుమారి, ఎ.ఎన్.యం. మస్తాన్, ఆశా కార్యకర్త రత్నం, అంగన్‌వాడీ పిల్లల తల్లిదండ్రులు పాల్గొని డి.ఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు. తదుపరి విద్యార్థులకు విద్యాసామగ్రి, పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.



రెవెన్యూ క్రీడలకు రూ.10లక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : నెల్లూరు నగరంలో జరగనున్న 10వ రెవెన్యూ క్రీడలకు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి చేయూతనిచ్చారు. రెవెన్యూ క్రీడా సాంస్కృతిక ఉత్సవాల నిర్వహణ కోసం రూ.11 లక్షల ఆర్థిక సహాయం చేశారు. ఈ మేరకు శుక్రవారం నెల్లూరులోని తన నివాసంలో అసోసియేషన్ సభ్యులకు చెక్కును అందించారు. ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆనంద్ నేతృత్వంలో ఈ నెల 11, 12, 13 తేదీల్లో నెల్లూరు నగరంలోని ఏసి సుబ్బారెడ్డి స్టేడియంలో రెవెన్యూ క్రీడా సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించడానికి అనుమతిచ్చారు. జిల్లా రెవెన్యూ క్రీడా సాంస్కృతిక ఉత్సవాల్లో పాల్గొనే జిల్లాలోని రెవెన్యూ క్రీడాకారులకు కావాల్సిన సౌకర్యాలను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి విపిఆర్ ఫౌండేషన్ తరఫున క్రీడా దుస్తులు అందజేస్తున్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ జె.ఉదయ భాస్కర్, తెలుగు గంగ ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్ డి హుస్సేన్ సాహెబ్, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా రిటైర్డ్ రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.


ఉదయగిరికి రూ.7లక్షల ఎంపి నిధులు



ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి : ఉదయగిరిలో స్థానికులు ప్రస్తావించిన విద్యుత్ సమస్యపై ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సత్వరమే స్పందించారు. విద్యుత్ సమస్యను పరిష్కరించేందుకు ఎంపి నిధుల నుండి రూ.7 లక్షల మంజూరు చేసి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. గురువారం ఉదయగిరి పట్టణంలోని దిలావర్ భాయ్ వీధిలో షబ్బీర్ కాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటికీ టిడిపి కార్యక్రమం కింద ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎంఎల్ఏ కాకర్ల సురేష్ ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ నేపథ్యంలో స్థానికులు తాము ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యను ఎంపీ, ఎంఎల్ఏ దృష్టికి తెచ్చారు. ఉదయగిరి పట్టణంలోని షబ్బీర్ కాలనీలో నివాస గహాలపై నుంచి ప్రస్తుతం వెళుతున్న 11 కెవి సబ్‌స్టేషన్ లైన్లు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్‌లను స్థల మార్పిడి చేయాలని కోరారు. వైర్లు ఇంటి మీదుగా వెళ్లడం వల్ల విద్యుత్ ప్రమాదాలు జరుగుతున్నాయని, కరెంట్ షాకులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని నివాసితులు చెప్పారు. దాంతో స్పందించిన ఎంపీ, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు.

యాత్రికులకు సౌకర్యాలు కల్పించాలి

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : రొట్టెల పండగ సందర్భంగా శ్రీశ్రీశ్రీ హజరత్ ఖాజా నాయబ్ రసూల్ దర్గాకు వచ్చే భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేసే నిమిత్తం ఎంపిడిఒ అధ్యక్షతన రెవెన్యూ, పోలీస్, పంచాయతీ యంత్రాంగంతో సమావేశం నిర్వహించారు. అనంతరం దర్గా పరిసర ప్రాంతాలలో, వాహనాలు నిలుపు స్థలాలను, దొరసానమ్మ తోటలోని కంపచట్లను మండల అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ ఎ.సైదులు, దర్గా ఇఒ మహమ్మద్ హుస్సేన్, సర్పంచి తాజున్నీసా జిలాని, ఇఒఆర్‌డి రమేష్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



వీల్‌చైర్ అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మండలం మురగళ్ల గ్రామానికి చెందిన గార్లపాటి పెంచలయ్యకు రెండు నెలల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో పెరాలసిస్ వల్ల ఎడమ కాలు ఎడమ చేయి పనిచేయక పోవడంతో అతని పరిస్థితిని గురించి గ్రామానికి చెందిన పలువురు డాక్టర్ ప్రణీత్ దృష్టికి తీసుకువచ్చారు. దాంతో స్పందించిన డాక్టర్ వింజం దొరసానమ్మ మెమోరియల్ ట్రస్టు అధినేత, ఎస్‌విపి వైద్యశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ప్రణీత్ స్పందించి శుక్రవారం ట్రస్ట్ సభ్యుడైన తోడేటి అశోక్ ద్వారా వీల్‌ఛైర్‌ను అతనికి అందజేశారు. తనకు వీల్‌ఛైర్ అందజేసినందుకు పెంచలయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



'ఉపాధి' పనులు పరిశీలన

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులలో భాగంగా జరుగుతున్న కాలువ పూడికతీత పనులను ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ పరిశీలించారు. వేతనదారులు తమకు కేటాయించ బడిన కొలతల ప్రకారం పనిచేసి ప్రభుత్వం ప్రకటించిన రూ.307 వేతనాన్ని పొందే విధంగా పనిచేయాలని సూచించారు. ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు, సాంకేతిక సహాయకులతో ముందుగానే కొలతలు ఏర్పాటు చేయించుకొని వాటి ప్రకారం పని చేయాలని తెలిపారు. ప్రస్తుత వాతావరణం ఉపాధి పనులు చేయడానికి అనుకూలంగా ఉన్నందున ఎక్కువ గంటలు పనిచేసి పూర్తిస్థాయి వేతనాన్ని పొందాలని తెలిపారు. డిప్యూటీ ఎంపిడిఒ, క్షేత్ర సహాయకుల, మేట్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-సంగం : సంగం పెన్నా బ్యారేజీ సమీపంలో ఉన్న హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో రక్షణ యూత్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు నరసింహులు విద్యాసామగ్రి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఇఒ మల్లయ్య పాల్గొని 28మంది విద్యార్థులకు రూ.10వేలు విలువైన విద్యాసామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ మల్లయ్య దాత నరసింహులుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరి, గ్రామస్తులు పాల్గొన్నారు.

సిసిరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం 8వ వార్డు చింతం వారి వీధిలో రూ.22 లక్షలతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డుకు ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్, డిఈ సాయి రామ్, కావలి పట్టణ టీడీపీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య, స్థానిక వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదరణ కేంద్రంలో జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-బిట్రగుంట : భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో శుక్రవారం కావలికి చెందిన నోటి ప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదరణ కేంద్రంలోని వారికి కావలి రూరల్ విద్యుత్ శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి బిర్యానీ ప్యాకెట్లు, పండ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆదరణ కేంద్రం డైరెక్టర్ సింహాద్రి మాట్లాడుతూ ప్రసాద్ రెడ్డి మంచి మనసుతో ఆదరణ కేంద్రంలో అనాథలతో కలిసి జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో కావలి రూరల్ విద్యుత్ శాఖ అధికారి శ్రీనివాసులు రెడ్డి, ప్రసాద్ రెడ్డి మిత్రులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల 'సుపరిపాలనలో తొలిఅడుగు'



కావలిలో...

ప్రజాశక్తి-కావలి

కూటమి ప్రభుత్వ సూపర్‌సిక్స్ పథకాలతో ప్రతి ఇల్లు సంతోషంగా ఉందని, కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై ప్రజల్లో సంతృప్తి నెలకొందని కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి కావలి పట్టణంలోని 8వ వార్డు చింతంవారి వీధిలోని 96, 97 బూత్‌ల పరిధిలో పర్యటించారు. వార్డులోని ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి, తెలుసుకున్నారు. వివరాలను "మై టీడీపీ యాప్"లో అప్‌లోడ్ చేసి వాటితో సెల్ఫీ దిగారు. కరపత్రాలు అందచేసి, ప్రభుత్వం అమలు చేస్తున్న, అమలు చేయబోయే పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలు చాలా ప్రశాంతంగా ఉన్నారని, సత్వరంసమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనతో మంత్రి నారా లోకేష్ సూచనలతో జరుగుతున్న ఈ కార్యక్రమంలో సామాన్య కార్యకర్త నుండి ముఖ్యమంత్రి వరకు ప్రతి ఒక్కరూ ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందని, సమస్యల సత్వర పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. అందుకే ఇది మంచి ప్రభుత్వమని, ప్రజల ప్రభుత్వం అని అన్నారు. కార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ పోతుగంటి అలేఖ్య, శ్రీకాంత్, కిర్లాని సప్తగిరి హుస్సేన్, కరీముల్లా, మొగల్ రహీమ్ బేగ్, ఖమర్ బాబు, షేక్ మస్తాన్, అబ్దుల్ రహీమ్, అబ్దుల్ హఫీజ్, రసూల్, మస్తాన్, హజరత్, రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య, యూనిట్ ఇన్‌చార్జిలు, బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వింజమూరు : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సంవత్సరంలో సుపరిపాలన కార్యక్రమాన్ని రాష్ట్రంలోని ప్రతి ఇంటింటికి అందరికీ తెలియచేయాలని కోరారు. అందులో భాగంగానే వింజమూరు మండల పరిధిలోని శంఖవరం గ్రామంలో టిడిపి నాయకులు ఇంటింటికీ సుపరిపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్ల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు కే నాగిరెడ్డి, గూడా నర్సారెడ్డి, శ్రీనివాస నాయుడు, శ్రీను, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని పొంగూరు, డిసిపల్లి గ్రామాల్లో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని టిడిపి నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంసి చైర్మన్ జనార్ధన్ నాయుడు పాల్గొని గడప గడపకు వెళ్లి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను, రానున్న, అమలు చేయబోతున్న పథకాలను కరపత్రాలను అందించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షులు నారాయణ, పొంగూరు ఉప సర్పంచ్ ఏలూరి శివప్రసాద్, ఏలూరి రామచంద్రయ్య, గుర్రం నాగేశ్వరరావు, కర్నాపుల శ్రీనివాసులు, రమేష్ రెడ్డి, పెద్ద మస్తాన్, సోంపల్లి జయ రామయ్య, టీడీపీ ఉపాధ్యక్షుడు వంకి రెడ్డి, రామ్మోహనరెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రమేష్ రెడ్డి, జనసేన నాయకులు పసుపులేటి హజరత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : గంగిరెడ్డిపల్లి, ఉదయగిరి పట్టణంలో యూనియన్ రోడ్డు మంగలికట్ల తదితర ప్రాంతాలలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి సుపరిపాలనలో తొలి అడుగుతో డోర్ టు డోర్ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మన్నేటి వెంకటరెడ్డికి గడపగడపలో అపూర్వ ఆదరణ లభిస్తూ ప్రజల దీవెనలు వెల్లువెత్తడంపై వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ముస్లిముల పవిత్రమైన పీర్ల పండుగకు తన తరఫున రూ.15 వేల విరాళాన్ని అందించారు. కార్యక్రమంలో మట్ల రామయ్య, గాజుల బాబు, అంకయ్య, ప్రసాద్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : ఎంఎల్ఏ క్రిష్ణారెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం పంచాయతీ 186వ బూత్‌లో సుపరిపాలన కార్యక్రమంను మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రారంభించారు. మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి లేళ్లపల్లి సుధీర్ బాబు, సీనియర్ నాయకులు కోడూరు వెంకటేశ్వర్లు రెడ్డి, పేట శ్రీధర్, తోట ప్రసాద్, అడపా ప్రసాద్, పొట్టేళ్ల హరిబాబు, బంక జయరాజు, శివ కోటయ్య, సుజన్, గౌతమ్, ఎస్కే, రఫీ, చిలకా జానకి రామయ్య, షేక్ అఖిల్, బొడ్డు ప్రభాకర్ రెడ్డి, నరసింహారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వరికుంటపాడులో...

ప్రజాశక్తి-వరికుంటపాడు : పేదలకు మంచి చేయాలన్న ఏకైక లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎంఎల్ఎ కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కాకొల్లువారి పల్లిలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని మండల నాయకత్వం ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక నాయకులతో కలిసి ఎంఎల్ఎ ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ కాకర్ల సురేష్‌కు మహిళలు అపూర్వ స్వాగతం పలికారు. ఎక్కడికెళ్లినా ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు. స్థానిక నాయకులు ఇంటింటికి తిరిగి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, జెడ్‌పిటిసి నాగేంద్ర, మండల తెలుగు యువత అధ్యక్షులు లక్ష్మీనారాయణ, వైస్ ఎంపిపి దేవానబోయిన మధు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ మహేష్, రాష్ట్ర గిరిజన సంక్షేమ డైరెక్టర్ ఆవుల అరుణ, టిడిపి నాయకులు మాధవరపు నాగరాజు, మండల, గ్రామ కూటమి నేతలు, క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జులు, బూత్ కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న ఎల్ఐసి బ్రాంచ్ కార్యదర్శి శ్యామ్ ప్రభాకర్

రక్తదానం ప్రాణదానంతో సమానం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రక్తదానం అనేది ప్రతిఒక్కరూ చేయాల్సిన సామాజిక బాధ్యతని ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యదర్శి శ్యాం ప్రభాకర్, అధ్యక్షులు టి రమేష్ అన్నారు. ఎల్ఐసి ఆఫ్ ఇండియా ఎంప్లాయిస్ యూనియన్ ఆత్మకూరు శాఖ ఆధ్వర్యంలో కార్యాలయ ప్రాంగణంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా తొలి మూడు రోజులు వివిధ రకాల కార్యక్రమం చేపట్టి నేడు స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో కార్యాలయ సిబ్బంది, ఇన్సూరెన్స్ ఏజెంట్స్, గ్రామ యువకులు రక్తాన్ని స్వచ్ఛందంగా అందించారు. ఈ కార్యక్రమాన్ని జీవిత బీమా సంస్థ ఎంప్లాయిస్ యూనియన్ ఆత్మకూరు బ్రాంచ్ అధ్యక్షులు రమేష్, కార్యదర్శి శ్యాం ప్రభాకర్, సాయితేజ, రమాదేవి ల ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ ప్రముఖులైన చంద్ర. వెంకటసుబ్బానాయుడు, సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, రెడ్‌క్రాస్ ఆత్మకూర్ చైర్మన్ సాధిక్ హుస్సేన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సంధాని, ఎన్‌జిఒ వాగాల శ్రీహరి, ఆత్మకూరు నాగయ్య, శ్రీనివాస స్కూల్ కరస్పాండెంట్ సురేష్ బాబు, తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా రక్తదానం చేసిన వారికి కార్యక్రమనికి సహకరించిన అందరికీ ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయర్స్ అసోసియేషన్ కార్యదర్శి శ్యామ్ ప్రభాకర్, అధ్యక్షుడు రమేష్ ధన్యవాదాలు తెలిపారు.

మన్నెమాల అన్నపూర్ణమ్మ నేత్రదానం

ప్రజాశక్తి-కావలి



మాజీ ఎఎంసి చైర్మన్ మన్నెమాల సుకుమార్ రెడ్డి మాతృమూర్తి మన్నెమాల అన్నపూర్ణమ్మ (90) మరణానంతరం నేత్రదానం చేశారు. గురువారం రాత్రి ఆమె మరణించిన వెంటనే సుకుమార్ రెడ్డి రెడ్‌క్రాస్ సభ్యులకు సమాచారమిచ్చి, తమ తల్లి కార్నియాలను సేకరించాలని కోరారు. జిల్లా రెడ్‌క్రాస్ పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరిరెడ్డి, కావలి రెడ్‌క్రాస్ పాలకమండలి సభ్యులు, అభయం సేవాసంస్థ నిర్వాహకులు ఇలింద్ర శ్రీవాణి, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి నేత్రాలను అందజేశారు. యల్‌వి ప్రసాద్, ఐ ఇన్‌స్టిట్యూట్ టెక్నీషియన్ సునీల్ తన సిబ్బందితో వచ్చి సకాలంలో కార్నియాలను సేకరించారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్, అభయం సేవాసంస్థ ప్రతినిధులు శ్రీవాణి, రవిప్రకాష్, కలికి శ్రీహరిరెడ్డి సుకుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. సుకుమార్ రెడ్డి మాట్లాడుతూ 90 సంవత్సరాల తమ తల్లి అన్నపూర్ణమ్మ కళ్ళు మరో ఇద్దరికీ చూపు కల్పించడం తమకు సంతోషం, గర్వంగా ఉందన్నారు. ఇకపై తాను నేత్ర, అవయవదాన ఉద్యమాలకు అండగా ఉంటానని పేర్కొన్నారు.

విట్స్ కళాశాలలో స్నాతకోత్సవం

ప్రజాశక్తి-కావలి



కావలి విశ్వోదయ విద్యా సంస్థల వ్యవస్థపకులు డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి (డి.ఆర్.) స్థాపించిన విట్స్ కళాశాల మొదటి స్నాతకోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పట్టభద్రులైన విద్యార్థులకు ముఖ్య అతిథిగా హాజరైన అనంతపురం జె.ఎన్.టి.యు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ హెచ్. సుదర్శనరావు ఉత్తీర్ణతా సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. విట్స్ కళాశాల మొదటి స్నాతకోత్సవం స్వయం ప్రతిపత్తి హోదాలో నూతనంగా పట్టభద్రులైన ఇంజనీర్లు, వారి తల్లిదండ్రులు, జె.ఎన్.టి.యు. ఎ.వి.సి., అకడమిక్ విభాగానికి చెందిన ప్రముఖులందరితో కావలి పట్టణంలోని కె.వి.ఆర్. కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వి.సి. సుదర్శనరావు మాట్లాడుతూ నేటితరం ఇంజనీర్లు ఆధునిక వ్యవస్థలో ఉత్పన్నం అవుతున్న నూతన పోకడలకు తగ్గట్లుగా తమ విజ్ఞానాన్ని అన్ని విభాగాలలో పెంపొందించుకోవాలని, దానిని బట్టి తమ ప్రాధాన్యతను నిలబెట్టుకుంటూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉద్ఘాటించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల చైర్మన్ దొడ్ల విద్యాధర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, తమ కళాశాలలో ఉత్సాహవంతులైన విద్యార్థులకు అన్ని విధాలైన అనుకూల పరిస్థితులను కల్పిస్తున్నామని తెలిపారు. దానిని బట్టి, తమ కళాశాల పూర్వ విద్యార్థులు దేశ, విదేశాలలో ఉన్నత స్థానాలలో స్థిరపడ్డారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి. లుకోధర్ 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించిన నివేదికను సమర్పించారు. శోభాయమానమైన ఈ స్నాతకోత్సవ సభకు విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్ రెడ్డి, జె.ఎన్.టి.యు. ఎ. ప్రతినిధి డాక్టర్ మురళి, కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ ప్రత్యూష రెడ్డి, అకాడమిక్ ఇన్‌చార్జ్ డాక్టర్ డి. లిఖిత్ రెడ్డి, విశ్వోదయ ప్రముఖులు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.శ్రీనాథ్ రెడ్డి, డాక్టర్ వి.వి. సుశీల్ కుమార్, డాక్టర్ కె.వి. సుబ్బయ్య, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

అల్లూరి సీతారామరాజు జయంతి

ప్రజాశక్తి-కావలి : ఆంధ్రుల ముద్దుబిడ్డ విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా కావలి పట్టణం గురుకుల గిరిజన బాలికల పాఠశాలలో శుక్రవారం అల్లూరి సీతారామరాజు జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ఝాన్సీ పలు విషయాలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొని స్వాతంత్ర్య సమర యోధులు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : బ్రిటీష్ పాలకులను ఎదిరించి సాయుధ పోరాటం చేసి మన్యం ప్రాంత విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అంగన్‌వాడీ కార్యకర్త షేక్.షకీలా అన్నారు. శుక్రవారం ఆత్మకూరు పట్టణంలోని ఎల్ఆర్‌పల్లి, ఒకటవ సెంటర్ అంగన్‌వాడీ కేంద్రంలో అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు కార్యకర్త షకీలా ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కార్యకర్త షకీలా, ఆయా విజయ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : బ్రిటీషర్ల గుండెల్లోకి దూసుకుపోయిన విప్లవ బాణం అల్లూరి సీతారామరాజు అని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాములు అన్నారు. శుక్రవారం ఆత్మకూరు పట్టణంలోని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు 128వ జయంతి నిర్వహించారు. ముందుగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన పోరాటపటిమను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది మధు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఉదయగిరి : మేకపాటి గౌతమ్ రెడ్డి ప్రభుత్వ వ్యవసాయ కళాశాలలో మన్యం వీరుడు అల్లూరి 128వ జయంతి వేడుకలను అసోసియేట్ డీన్ కృష్ణారెడ్డి సిబ్బందితో కలిసి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం పలువురు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు అన్యాయాలకు దోపిడీలకు వ్యతిరేకంగా చేసిన పోరాటం దేశ స్వాతంత్ర పోరాటంలో గర్వించదగ్గ అధ్యాయమన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్‌లు రఘునాథ రెడ్డి, సునీత, జి.రమేష్ కిషన్‌తేజ్, శోభ, క్రాంతి, సునీత, సురేష్, రమేష్ నాయక్, లహరి, బోధనేతర సిబ్బంది కమలప్రియ, చంద్రబాబు, వేణుగోపాల్, ధనుంజయ చారి పాల్గొన్నారు.



యుటిఎఫ్ సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-వింజమూరు

వింజమూరు పట్టణంలో గత రెండు రోజులుగా యుటిఎఫ్ మండల శాఖ పరిధిలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నామని యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ జి.చెంచలబాబు తెలిపారు. అందులో భాగంగానే శుక్రవారం వింజమూరులోని గర్ల్స్ హైస్కూల్లో క్లస్టర్ పరిధిలోని ఉన్న పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ జి.చెంచలబాబు, మండల అధ్యక్షులు ఆర్.వెంకటేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.వీరాంజనేయులు సభ్యులు పాల్గొన్నారు.



విద్యాసామగ్రి అందజేత

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని పెద్దిరెడ్డిపల్లిలో ఉన్న మోడల్ ప్రైమరీ పాఠశాలలో చదువుతున్న 50మంది విద్యార్థులకు ప్రముఖ పారిశ్రామికవేత్త అడుసుమల్లి వెంకట నారాయణ సుమారు రూ.20వేల విలువ గల విద్యాసామగ్రిని శుక్రవారం అందజేశారు. పాఠశాల భవనంనకు సొంత ఖర్చులతో మరమ్మతులు చేయించి విద్యార్థుల అవసరాలను తీర్చారు. వారికి తల్లిదండ్రులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేసి చిరు సత్కారం చేశారు. అనంతరం వెంకట నారాయణ మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమానికి గ్రామస్తుల ందరూ సహకరించి విద్యార్థులందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పిలుపునిచ్చారు. ఎస్ఎంసి చైర్మన్ మాలకొండయ్య, నాదెండ్ల రాజా, అడుసుమల్లి రవి, గురవయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీంద్ర, ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, మధు, నరసింహం తదితరులు పాల్గొన్నారు.

గురుకులంలో సందర్శన

ప్రజాశక్తి-సంగం

సంగం గురుకుల పాఠశాలలో డెంగీ నివారణా మాసోత్సవం సందర్భంగా శుక్రవారం డాక్టర్ అశోక్ కుమార్ సందర్శించారు. పాఠశాలలో డార్మెంటరీ, వంట గది, సరుకులు నిల్వ ఉండే గదులను పరిశీలించి, పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం డెంగీ నివారణపై విద్యార్థులతో అవగాహనా ర్యాలీ నిర్వహించి, డెంగీ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి వారికి వివరించారు. ప్రిన్సిపాల్ సుమతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రేపు జెవివి మహాసభలు

ప్రజాశక్తి - ఉదయగిరి

నెల్లూరు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీలో 6వ తేదీన జరగనున్న 18వ జన విజ్ఞాన వేదిక మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా జెవివి గౌరవ అధ్యక్షులు షేక్ దస్తగిరి అహ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మేధావులు రాజకీయ నాయకులు లాయర్లు డాక్టర్లు అనేకమంది ఈ మహాసభలకు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంకు జిల్లా రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, నెల్లూరు కార్పొరేషన్ కమిషనర్ వై ఒ నందన్, జన విజ్ఞాన వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ నాగేశ్వరరావు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ జి సుధాకర్ రెడ్డి, సర్వశిక్ష అభియాన్ ఏపీ సి వెంకటసుబ్బయ్య, ప్రజా ప్రతినిధులు, పలు శాఖల అధికారులు హాజరవుతారన్నారు. ప్రతిఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

ఘనంగా మొహర్రం వేడుకలు

ప్రజాశక్తి-మర్రిపాడు : త్యాగాలకు ప్రతీకగా నిలిచే మొహర్రం వేడుకలను మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. పీర్ల చావిడి నుండి పీర్లనుగ్రామ పురవీధుల్లో ఊరేగిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కులమతాలకు అతీతంగా ప్రజలు పాల్గొని ఐక్యతను చాటుకున్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-నెల్లూరు : సంతపేట టింబర్ ముఠా వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. 9 మందితో నూతన కమిటీ ఎన్నికయింది. అధ్యక్ష, కార్యదర్శులుగా కుడుముల రవి, నరమాల వెంకటేశ్వర్లు, ట్రెజరర్ గా పి ఈశ్వరయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సిఐటియు నెల్లూరు నగర కార్యదర్శి జి నాగేశ్వరరావు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోర్స్ రద్దు, కార్మిక చట్టాల పునరుద్ధరణ, అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ఉద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా జులై 9న జరుగు దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు నగర అధ్యక్షులు ఏ శ్రీనివాసులు పాల్గొన్నారు.

బదిలీ టీచర్‌కు సత్కారం

ప్రజాశక్తి - ఉదయగిరి

మండల పరిధిలోని బండగానిపల్లి పంచాయతీ బిజ్జంపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయునికి తోట సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఐదేళ్ల నుండి గణిత ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న జె.కృష్ణయ్య సేవలను సహోపాధ్యాయులు కొనియాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జె.మాధవరావు పాల్గొన్నారు.

ఆకస్మికంగా తనిఖీ

ప్రజాశక్తి - ఉదయగిరి

గండిపాలెం పిహెచ్‌సి పరిధిలోని వెంగళరావు నగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో జరుగుతున్న జాతీయ డెంగీ మాసోత్సవాల కార్యక్రమాన్ని జిల్లా మలేరియా అధికారిణి ఇ.హుస్సేనమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆమె మాట్లాడుతూ ఫ్రైడేను ప్రతిఒక్కరూ డ్రైడేగా ఈ కార్యక్రమాన్ని పాటించాలన్నారు. ముఖ్యంగా ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు వినీత, మలేరియా సబ్ యూనిట్ అధికారి షేక్ గాజుల నౌషద్ బాబు, శివకుమారి పాల్గొన్నారు.

వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

స్థానిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న డాక్టర్ సురేష్ బాబు శుక్రవారం 104 సిబ్బందితో కలిసి, ఎఫ్‌డిపిలో భాగంగా గుడిపాడులోని ప్రజలకు హాస్పిటల్లో సిబ్బందితో కలిసి సుమారు 40 మందికి పైగా రోగులకు వైద్యం అందించారు. కార్యక్రమంలో గుడిపాడులోని వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

సెమినార్లో మున్సిపల్ చైర్‌పర్సన్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

భారతదేశ రాజధాని ఢిల్లీలో రెండు రోజులపాటు నిర్వహించే మున్సిపల్ చైర్ పర్సన్‌లకు సెమినార్ నిర్వహించారు. ఢిల్లీలో కేంద్ర పట్టణాభివృద్ధి సంస్థ పంచాయతీరాజ్ సంస్థ ఆధ్వర్యంలో శుక్ర, శనివారాల్లో రెండు రోజులపాటు జరిగే ఈ సెమినార్‌కు ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకట రమణమ్మ పాల్గొన్నారు. రాష్ట్రాల్లో మున్సిపాలిటీల చైర్మన్లు, చైర్ పర్సన్‌లు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

ప్రసిద్ధ పుణ్యక్షేత్ర మైన ఖాజా నాయబ్ రసూల్ అమ్మాజాన్ కలిసి ఉన్న ఎఎస్‌పేటలో రొట్టెల పండుగను పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు, వచ్చే వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నామని సంగం సిఐ వేమారెడ్డి తెలియజేశారు. ఆయన వెంట ఎస్ఐ ఎ.సైదులు సిబ్బంది పాల్గొన్నారు.

అన్నపూర్ణమ్మకు ఎంఎల్ఎ నివాళులు

ప్రజాశక్తి-కావలి

కావలి మాజీ ఎఎంసి చైర్మన్ మన్నెమాల సుకుమార్ రెడ్డి మాతమూర్తి అన్నపూర్ణమ్మ (90) మృతి చెందారన్న విషయం తెలుసుకున్న కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శుక్రవారం సుకుమార్ రెడ్డి నివాసానికి చేరుకొని, అన్నపూర్ణమ్మ మృతదేహాన్ని దర్శించి, నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి పాల్గొన్నారు.



ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని కావలి యడవల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాధారణ బదిలీ అయిన ఉపాధ్యాయులను శుక్రవారం సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఒ.వెంకటేశ్వరరావు, ఆంగ్ల ఉపాధ్యాయులు ఇస్మాయిల్, సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులు సుధాకర్, పిఇటి ఉపాధ్యాయుడు గురవయ్య, గణిత ఉపాధ్యాయులు శ్రీనివాసులు, కావలి యడవల్లి ఎంపిపి మెయిన్ స్కూలు హెచ్ఎం పూజల.హరిబాబు బదిలీ అయ్యారు. గ్రామ పెద్దలు, మాజీ జిల్లా తెలుగు యువత అధ్యక్షులు ఏలూరు మాల్యాద్రి నాయుడు, గ్రామ సర్పంచ్ ముప్పూరి ధనమ్మ ,వార్డు మెంబర్ మన్నం మోహన్ రావు, విద్యా కమిటీ చైర్మన్ లు, ప్రత్యేక ఆహ్వానితులైన రాయం వెంకటేశ్వర్లు, పాఠశాల పూర్వ విద్యార్థి నాగినేని మస్తాన్, సచివాలయ సిబ్బంది, ఘనంగా సన్మానించి మొమెంటోలు అందించారు. ఈ సందర్భంగా ఏలూరు మాల్యాద్రి నాయుడు మాట్లాడుతూ ఇటువంటి ఉపాధ్యాయులు దొరకడం తమ అదష్టమని, వీరి హయాంలో పాఠశాల 100శాతం ఉత్తీర్ణత సాధించడం, ప్రతి సంవత్సరం ట్రిపుల్ ఐటిలో సీట్లు సంపాదించడం, పాఠశాల నుండి ప్రతి సంవత్సరం ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్పులు పొందడానికి ఎంతగానో కృషి చేసిన ఉపాధ్యాయులందరికీ, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు.

రవాణాలో కృష్ణపట్నం పోర్టు రికార్డులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: అదానీ పోర్ట్స్ లిమిటెడ్ (ఏపిఎస్ ఈజెడ్) అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ (ఏకేపీఎల్), జూన్ 2025లో అత్యధికంగా 5.85 మిలియన్ మెట్రిక్ టన్నుల (ఎంఎంటీ) నెలవారీ కార్గో వాల్యూమ్‌ను నమోదు చేయడం ద్వారా కొత్త మైలురాయిని చేరుకుంది. ఇది గత నెలలో 5.74 ఎంఎంటీ రికార్డును అధిగమించి వరుసగా రెండవ నెలలో కూడా రికార్డులను బద్దలుకొట్టింది. ఏకేపీఎల్ సీఈఓ జగదీష్ పటేల్ ఈ విజయాన్ని సమిష్టి కృషి, కార్యాచరణ నిబద్ధత వలన జరిగిందని తెలిపారు. ఈ మైలురాయి ప్రతి ఉద్యోగి అవిశ్రాంత కృషి, సమన్వయంతో పాటు అచంచలమైన అంకితభావానికి నిదర్శనం" అని ఆయన అన్నారు. "దీన్ని సాధ్యం చేసినందుకు తమ ఉద్యోగులు, వ్యాపార భాగస్వాములు, విలువైన కస్టమర్లకు సీఈఓ జగదీష్ పటేల్ హృదయపూర్వక ధన్యవాదాలు. తెలిపారు. పోర్ట్ ప్రారంభం నుంచి ఇంత పెద్ద వాల్యూమ్‌ను సాధించడం ఇది రెండవసారి మాత్రమే." ఈ మైలురాయిని ఏకేపీఎల్ గ్రౌండ్ టీం పనితీరు, నిబద్ధత, జట్టు కృషి, పోర్ట్ కార్యాచరణ సామర్థ్యం, వృద్ధి పథాన్ని సూచిస్తున్నాయన్నారు. ఈ పనితీరుతో, అదానీ కృష్ణపట్నం పోర్ట్ భారతదేశ తూర్పు తీరంలో ప్రముఖ లాజిస్టిక్స్ హబ్‌గా తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుందని పేర్కొన్నారు. పెరుగుతున్న సముద్ర ఆర్థిక వ్యవస్థలో ఏకేపీఎల్ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.

విద్యార్థుల శాతాన్ని గణనీయంగా పెంచాలి

ప్రజాశక్తి-కోవూరు: పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు విద్యాబుద్ధులు అందిస్తున్న అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థుల శాతాన్ని మరింత పెంచేలా సమిష్టి కృషి జరపాలని ఆర్‌జెడి జయలక్ష్మి అన్నారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో సూపర్వైజర్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులకు దాగి ఉన్న నైపుణ్యాలను ప్రాథమిక దశ నుంచి వెలికి తీసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వాలు నిర్దేశించిన వేళలు తప్పక పాటిస్తూ రికార్డుల నిర్వహణ పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆదేశించారు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల బరువు, ఎత్తులను ప్రతి నెల 10వ తేదీ లోగా చేపట్టి సంబంధిత యాప్లో నమోదు చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల పరిసరాలను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా ప్రాథమిక దశ నుంచి చిన్నారులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై మరింత అవగాహన పెంచేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన వేళలు పాటిస్తూ విధి నిర్వహణలో అంకితభావం చూపాలన్నారు. క్రమం తప్పకుండా సీడీపీవోలు, సూపర్‌వైజర్లు అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేపట్టి అంగన్వాడీ కార్యకర్తల్లో బాధ్యత మరింత పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో జ్యోతి, ప్రాజెక్టు పరిధిలోని నాలుగు మండలాల సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

4కిలోల గంజాయి పట్టివేత

ప్రజాశక్తి- నెల్లూరు సంక్షేమం: గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను నెల్లూరు రైల్వే స్టేషన్ లో పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా నెల్లూరు డి ఎస్ ఆర్ పి జి మురళీధర్ మాట్లాడుతూ పట్టుబడ్డ వ్యక్తులు పశ్చిమ బెంగాల్ కి చెందిన బిష్ణు షబ్బార్, లాల్ షబ్బార్‌గా గుర్తించారు. రాష్ట్ర డిజిపి సత్య యేసు బాబు ఉత్తరం ప్రకారం ఏఎస్‌కాలంలో కావలి, నెల్లూరు, గూడూరు స్టేషన్ తనిఖీలు చేపట్టామన్నారు. పశ్చిమ బెంగాల్ నుండి వచ్చిన ప్రతి రైలును ప్లాట్ఫారం పైన తనిఖీ చేయగ నెల్లూరు స్టేషన్లో గంజాయిని పట్టుకున్నామని చెప్పారు. దొరికిన గంజాయి నాలుగు కేజీలు గా దాని విలువ 80 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఆర్‌పిఎస్ ఐ. హరిచందన కేసు నమోదు చేశారు. గంజాయి సరఫరా ప్రక్రియలో చేసేవాళ్లను, చేయించే వాళ్లను కనుక్కోవాలని విచారణ చేపట్టామన్నారు. ఈ సమాచారం తనిఖీలలో పాల్గొన్న రైల్వే సిఐ ఎ.సుధాకర్, ఆర్ పి ఎస్ ఐ జి. మాలకొండయ్య, రవి, మణికంఠ, నుశ్రీ, లను నెల్లూరు డిఎస్ఆర్పి జి. మురళీధర్ అభినందించారు.

గుర్తు తెలియని వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి-నెల్లూరు సంక్షేమం: స్థానిక వేదాయపాలెం రైల్వే స్టేషన్ మధ్య కేరళ ఎక్స్‌ప్రెస్ రైలు కింద పడి గాయాలతో మృతిచెందాడని ఆర్.పి.ఎస్. ఐ ఎన్. హరిచందన తెలిపారు. మృతుని వయస్సు 35-40 సంవత్సరాలు మధ్య ఉంటుందన్నారు. చనిపోయిన వ్యక్తి కుడి చేతి పై ఎస్ఎల్ టి అనే అక్షరాలు, ఎడమ చాతిపై ఎస్ అక్షరం పచ్చబొట్టుగా ఉన్నాయన్నారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని పంచనామాకు పంపి విచారణ చేపట్టామన్నారు. చనిపోయిన వ్యక్తి గురించి మరిన్ని విషయాలు తెలియాలన్నారు.

మెప్మా సంఘాలలో పారదర్శకత

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్: స్థానిక స్వశక్తి భవన్లో పట్టణ సమాఖ్య ఒకటి పరిధిలో ఆర్పీల సమీక్ష సమావేశం ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. లీలారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెప్మాలోని సంఘాల డేటా పారదర్శకత పెరిగిందన్నారు. ఆర్పీల పని విధానం ఇంకా మెరుగుపరచుకోవాల్సి ఉందన్నారు. సంఘాల మీటింగ్లు ఇకనుంచి మహిళా అంశంలో పొందుపరచాలని లోన్స్ అన్ని లోన్ ఛార్జ్ షీట్ లో తప్పనిసరిగా చేర్చాలని తద్వారా డూప్లికేట్ సంఘాలకు చెక్కు పెట్టొచ్చు అన్నారు. క్రమం తప్పకుండా ఆడిట్ చేయడం ద్వారా పారదర్శకత మెరుగుపడుతుందని తెలిపారు. ఐబి అంకయ్య మాట్లాడుతూ ఆర్పీల క్రమశిక్షణతో మెలగాలని ఆన్లైన్లో పొందుపరిచే డేటాలను తప్పులు లేకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో సిఎంఎ కవిత, సిఇఒ హైమా రీబా, టీఎల్ఎఫ్ అధ్యక్షులు లక్ష్మీ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలని సంతకాల సేకరణ

ప్రజాశక్తి-నెల్లూరు నగరం: యువగళం యాత్రలో నారా లోకేష్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని, నిరుద్యోగుల చేత సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సేకరణ కార్యక్రమాన్ని శుక్రవారం నగరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి షేక్. మున్నా మాట్లాడుతూ హామీల సాధన కోసం ఈనెల15వ తేదీన కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. నిరుద్యోగుల పొట్ట కొడుతున్న కూటమి ప్రభుత్వం అని విమర్శించారు. రాష్ట్రంలో నిరుద్యోగులు ఉద్యోగాల కోసం, భృతి కోసం పోరాటాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. 20 లక్షల ఉద్యోగ ఉపాధి కల్పన ఎక్కడ అని ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. ఏడాది పాలనలో యువతకు ఇచ్చిన హామీలపై నోరు మెదపకపోవడం ప్రభుత్వ అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. నిరుద్యోగులకు భృతి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. నిరుద్యోగులను ప్రభుత్వం ఆదుకునేలా, ప్రభుత్వ శాఖలలో ఉండే అన్ని ఉద్యోగాలకు తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఫ్రైడే, డ్రైడే నిర్వహించాలి

ప్రజాశక్తి-కోవూరు: మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు పరిసరాలపరిశుభ్రత తదితర వాటిపై అవగాహన కల్పించి ప్రతి శుక్రవారం ఫ్రైడే,డ్రైడే కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించేలా చూడాలని సబ్ యూనిట్ ఆఫీసర్ నాగరాజు అన్నారు. కీటకజనిత వ్యాధుల నియంత్రణలో భాగంగా శుక్రవారం కోవూరు మండలం ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చెర్లోపాలెం ప్రాథమిక పాఠశాలలో ర్యాలీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు. దోమల నియంత్రణకు గానూ దోమ తెరలు వాడడమే కాకుండా వేపాకు పొగ అక్కడక్కడ వేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. అనంతరం డెంగ్యూ నివారణకు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రంగారెడ్డి, హెచ్ఎస్ ఇలియాజ్, హెచ్వీ విజయమ్మ, ఎంఎల్ వాచ్వీ జ్యోతి, ఆరోగ్య కార్యకర్తలు సురేష్, అంగన్వాడీ టీచర్లు భవాని, కవిత, ఆశా వర్కర్లు ఉన్నారు



మాట్లాడుతున్న జెడ్‌పి సిఇఒ

జెడ్‌పి సిఇఒ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: జిల్లా పరిషత్ కార్యనిర్వహణాధికారి మోహన్ రావు స్థానిక మండలంలోని పెనుబల్లి గ్రామంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఐ వి ఆర్ ఎస్ కాల్స్ గురించి ఆయన శుక్రవారం పెనుబల్లి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తడి, చెత్త పొడి చెత్త వేరుచేసి పంచాయతీ సిబ్బందికి సహకరించాలన్నారు. అనంతరం సచివాలయాన్ని పర్యవేక్షించి పి ఫోర్ సర్వే గురించి సిబ్బందికి సూచనలు ఇచ్చారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఓడా పెంచలయ్య, ఎంపీడీఓ నారాయణరెడ్డి, కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

స్థల వివాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: మండలంలోని పెనుబల్లి గ్రామంలో గత కొంతకాలంగా బంధువుల మధ్య స్థల వివాదం జరుగుతుంది. ఈ నేపథ్యంలో తక్కిడి హరికృష్ణ అనే వ్యక్తి తన స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టడంతో పెదనాన్న కుమారులైన యానదయ్య తో వివాదం మొదలైంది. దీంతో హరికృష్ణ మూడు రోజుల క్రితం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శుక్రవారం పోలీసులు గ్రామానికి వెళ్లి విచారణ చేపట్టారు. స్థలం వివాదానికి దిగిన వారిని స్టేషన్‌కు రావాలని ఆదేశించారు. పోలీసులకు ఫిర్యాదు చేశారని కోపంతో యానాదయ్య అనే వ్యక్తి మరి కొంతమందితో కలిసి హరికృష్ణ దంపతులపై దాడి చేశారు. దీంతో గాయపడిన దంపతులను బంధువులు ప్రభుత్వ ఆసుపత్రిలో తరలించి చికిత్స అందించారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపడుతున్నారు. తమ స్థలంలో తాము ఇంటి నిర్మాణం చేపడుతుంటే అన్యాయంగా తమపై పెదనాన్న కుమారులు దాడి చేశారని ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

లేబర్ కోడ్ అత్యంత ప్రమాదకరం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు



మాట్లాడుతున్న సిఐటియు మండల కార్యదర్శి రాజా

లేబర్ కోడ్ అత్యంత ప్రమాదకరమైందని, కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా డిమాండ్ చేశారు. మండలంలోని మహాలక్ష్మి పురం శరత్ రొయ్యలు ప్రాసెసింగ్ హేచరీలో, వెంకన్నపాలెం గ్రామంలోని మాస్ రొయ్యల ఉత్పత్తి హేచరిలలో శుక్రవారం కరపత్రాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. అనంతరం కంపెనీల యాజమాన్యాలకు సమ్మె నోటీసులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుండి ప్రాణ త్యాగాలు చేసి పోరాడి సాధించుకున్న ట్రేడ్ యూనియన్ చట్టం 1926, వర్క్ మెన్ కాంపెన్సేషన్ యాక్ట్ 1923, కనీస వేతనాలు చట్టం 1948, బోనస్, గ్రాట్యూటీ, పి ఎఫ్, ఈఎస్ఐ, వంటి 29 చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి వేసిందన్నారు. ఈ కోడ్స్ కార్మికుల హక్కులను హరించివేస్తాయని రాజా ఆందోళన వ్యక్తం చేశారు. అత్యంత ప్రమాదకరమైన లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ఈ నెల 9న దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె జరగబోతుందని ఆయన చెప్పారు. కార్మిక చట్టాలు అమలు చేయాలని కనీస వేతనాలు అమలు చేయాలని, కార్మికులు ప్రమాదం బారిన పడ్డప్పుడు యాజమాన్యం బాధ్యత వహించి కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలని. అదే విధంగా కార్మికుల పట్ల యాజమాన్యం శ్రద్ధ వహించాలని కార్మిక చట్టాలను అమలు చేయాలని ఫ్యాక్టరీలలో యాజమాన్యం తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రమాదంలో మరణించిన కార్మికులకు 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్స్ రద్దు కోసం కార్మిక చట్టాల అమలు చేయాలని, కనీస వేతనాల చట్టం అమలు చేయాలని జరగబోవు సమ్మెలో కార్మికులు పాల్గొని ఐక్యంగా సాధించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నరకూరు సెంటర్ ఆటో యూనియన్ కార్యదర్శి ఆరణి గోపి, చింతా రామ సుబ్బయ్య, చింతా శ్రావణ్ కుమార్, దుంపల సునీల్, జెడ్డా లెనిన్, ఆములూరు వెంకటరమణయ్య, ప్రజలు, సిపిఎం సానుభూతిపరులు పాల్గొన్నారు.

బోర్డు నాటిన జలవనరుల శాఖ

ప్రజాశక్తి-కోవూరు



బోర్డు పెట్టిన అధికారులు

కోవూరులోని జాతీయ రహదారి లారీ స్టాండ్ సమీపంలో సర్వే నెం.1009లో 10 సెంట్ల స్థలాన్ని గతంలో అప్పటి అధికార పార్టీకి చెందిన ఓ నేత ఆక్రమించుకుని చుట్టూ ప్రహరీకట్టుకున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో పీజీఆర్ఎస్లో వచ్చిన ఫిర్యాదుపై శుక్రవారం ఆ స్థలాన్ని పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇరిగేషన్ డీఈ వై. పెంచలయ్య, ఏఈ శ్రీనివాసులు, మండల సర్వేయర్ రమేష్ గౌడ్లు నిశితంగా పరిశీలన చేపట్టి సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ నేత ఆక్రమించిన ఆ స్థలంలో 10 సెంట్ల స్థలం జలవనరుల శాఖకు సంబంధించిందని ఈ సందర్భంగా చేపట్టిన సర్వేలో వెల్లడైంది. ఈ ప్రాంతంలో ఎక్కడి నుంచి ఎక్కడి వరకు జలవనరుల శాఖకు సంబంధించిన స్థలంలో ఉందో అక్కడి వరకు ప్రత్యేకంగా సర్వే రాళ్లు ఏర్పాటు చేసి ఆ ప్రాంతంలో ప్రత్యేకంగా ఈ స్థలం జలవనరుల శాఖకు సంబంధించింది అని బోర్డు కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మెన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి కోవూరు నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఇరిగేషన్ స్థలాలు ఆక్రమణకు గురైన విషయం తమ దృష్టికి వచ్చిందని, వీటిని సర్వేయర్ల ద్వారా సర్వే చేపట్టి అది తమ శాఖదైతే ఆ ప్రాంతంలో బోర్డు కూడా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.. నియోజకవర్గంలోని ఏ ప్రాంతాల్లో అయిన ఎక్కడైనా జలవనరుల శాఖ స్థలాలు ఆక్రమణలో ఉంటే తమ దష్టికి తీసుకురావాలని ప్రజలకు తెలిపారు. ఇప్పటికే ఈ స్థలం తమది తమది అంటూ రెండు వర్గాల వారు పోలీసుల చుట్టూ తిరుగుతున్న విషయం విధితమే.. ఎట్టకేలకు ఈ స్థలం జలవనధుల శాఖది అని గుర్తించడంతో ఆ ప్రాంతంలో సంచలనం కలిగించిం

పిపిపి విధాన అమలును నిలిపివేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్



మాట్లాడుతున్నఅశ్రీత్‌రెడ్డి

పి పి పి (పబ్లిక్ ప్రయివేట్ పార్టనర్షిప్) విధానాన్ని వైద్య కళాశాలలో అమలు పరచాలని కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వైసిపి జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు అశ్రీత్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక డైకాస్ రోడ్ లోని వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మోసపూరిత వాగ్దానాలు చేయడం పరిపాటిగా మారిందన్నారు. పి పి పి విధానాన్ని తీసుకురావడం చాలా బాధాకరమన్నారు. ఈ విధానం ద్వారా వైద్య కళాశాలలో కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి పోవడం ద్వారా ఎంబీబీఎస్ చదువుకోవాలని పేద విద్యార్థుల కలలు నాశనం అవుతాయన్నారు. అంతేకాకుండా వైద్య కళాశాలలకు అనుసంధానంగా ఉండే జనరల్ హాస్పిటల్ లో ఎన్నో లక్షల మంది పేదలకు ఉచిత వైద్యం దక్కదు అన్నారు. గత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో దేశంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో 17 వైద్య కళాశాలలో నెలకొల్పేందుకు ఆదేశాలు ఇచ్చారని, అంతేకాకుండా మొదటి దఫాగా నిర్మాణ పనులకు 2500 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని సందర్భంగా గుర్తు చేశారు. సుమారు 80శాతం పూర్తయిన కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రయివేట్ శక్తులకు ధారాధత్వం చేయడం బాధాకరమన్నారు. వైద్య కళాశాలలో నిర్వహణ ప్రభుత్వానికి భారంగా మారిందని 1800 సీట్లు వెనక్కి తీసుకోవాలని ఇండియన్ మెడికల్ కమిషనర్‌కు లేఖ రాయడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 7వ తేదీ సోమవారం నెల్లూరు జిల్లా కమిటీ సభ్యులు నియోజకవర్గ కమిటీ సభ్యులతో కలిసి విజయవాడలోని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ బిసి నీ కలిసి వైద్య విద్యార్థుల గోడు వెళ్లబోస్తామన్నారు. కార్యక్రమంలో విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సతీష్ బాబు ,నెల్లూరు రూరల్ అధ్యక్షులు రోహిత్ రెడ్డి ,కావలి అధ్యక్షులు పామంజి శ్యామ్ ,కందుకూరు అధ్యక్షులు అశోక్, సర్వేపల్లి అధ్యక్షులు హేమంత్, ఆత్మకూరు అధ్యక్షులు విష్ణు ,వెంకీ తదితరులు పాల్గొన్నారు.

బయోమెట్రిక్ ఇళ్ల వద్దనే..!

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 65 ఏళ్లు పైబడ్డ వృద్ధులు, వికలాంగులకు ఇంటికే రేషన్ సరఫరా చేయాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. వృద్ధులు, వికలాంగులు రేషన్ షాపులకు వెళ్లే విషయం ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం డోర్ డెలివరీ విధానాన్ని తెర పైకి తెచ్చింది. డోర్ డెలివరీ విధానంలో రేషన్ డీలర్లు అటు ప్రభుత్వానికి, ఇటు వృద్ధులు, వికలాంగులకు అదిరిపోయే ట్విస్ట్ ఇస్తున్నారు. 65 ఏళ్లు దాటిన వృద్ధులు, వికలాంగుల ఇళ్ల వద్దకు వెళ్లి రేషన్ సరుకులు ఇవ్వాలని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు డీలర్లు వారి ఇళ్ళ వద్దకైతే వెళుతున్నారు. గానీ డోర్ డెలివరీ విధానం మాత్రం అమలు కాకపోవడం గమనార్హం. డీలర్లు లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్తున్నప్పటికి డోర్ డెలివరీ విధానం అమలు కాకపోవడం ఏమిటనేది ప్రతి ఒక్కరి మదిలో తలెత్తుతున్న ప్రశ్న. ఇక్కడే అసలు ట్విస్ట్ ఉంది. డీలర్లు 65 ఏళ్లు పై బడ్డ వృద్ధులు, వికలాంగుల ఇళ్ల వద్దకు వెళ్లి వారి బయోమెట్రిక్ వేయించుకొని, షాపుల వద్దకు వచ్చి సరుకులు తీసుకోవాలని సలహాలు ఇస్తుండడంతో "ఇదే మి డోర్ డెలివరీ విధానం అబ్బా" అంటూ లబ్ధిదారులు నోరెళ్ల బెడుతున్నారు. ప్రస్తుతం ఈ విచిత్రమైన న డోర్ డెలివరీ విధానాన్ని తోటపల్లిగూడూరు మండలం కోడూరు పంచాయతీలోని గిరిజనులు ఎదుర్కొంటుండడం అత్యంత విచారకరం. 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, వికలాంగులు, మంచానికే పరిమితమైన వారికి ఇంటి వద్దనే రేషన్ పంపిణీ చేయాలని ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టమైన డోర్ డెలివరీ విధానానికి కోడూరు రేషన్ డీలర్లు ఇచ్చిన బిగ్ ట్విస్ట్ తో "ఆపరేషన్ సక్సస్..బట్ పేషెంట్ డైడ్" అన్న చందంగా డోర్ డెలివరీ విధానం మారింది. ఈ నేపథ్యంలో వృద్ధులకు, వికలాంగులకు రేషన్ సరుకులు లబ్ధిదారుల ఇళ్ల వద్దనే పంపిణీ అయ్యేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



బయోమెట్రిక్ చేస్తున్న దృశ్యం



సిఎం సహాయ నిధి అందజేత

ప్రజాశక్తి-కలిగిరి

మండలంలోని కాకుటూరు గ్రామానికి చెందిన మన్నేటి దేవమ్మకు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆరు లక్షల సిఎం సహాయనిధి ఎల్ఓసి పత్రాన్ని అందజేశారు.వింజమూరు లోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం బాధితులకు ఎమ్మెల్యే కాకర్ల చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ, తిరుపతి వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ మెడికల్ కళాశాలలో వైద్యం, ఆపరేషన్ చేయించుకున్నందుకుగాను, గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చొరవతో ఎల్ ఓ సి మంజూరు చేశారు. మా కుటుంబానికి అండగా నిలిచిన వారికి ఎల్లవేళలా కృతజ్ఞత భావం కలిగి ఉంటామని, తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, తదితరులున్నారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కొడవలూరు

:నాలుగవ లేబర్ కోడ్ నో రద్దు చేయాలని దేశవ్యాప్తంగా ఈనెల తొమ్మిదవ తేదీన నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కొడవలూరు మండల సిఐటియు కార్యదర్శి తలారి నరసింహులు కోరారు. ఈ సమ్మెను కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం సెంటర్‌లో నిర్వహిస్తామని తెలిపారు. ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం చేస్తున్నారని గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు లేక కార్మికులు మనసులు పోతున్నారని దానికి వ్యతిరేకంగా సమ్మె చేస్తున్నామని చెప్పారు. ఈ సమ్మెలో వ్యవసాయ కార్మికులు ముఠా కార్మికులు అంగన్వాడి సిబ్బంది ఆశ వర్కర్లు ఆటో కార్మికులు మున్సిపల్ కార్మికులు భవన నిర్మాణ కార్మికులు మిడ్ డే మీల్స్ వర్కర్లు సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కొడవలూరు

నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కోవూరు నియోజకవర్గం మండలంలోని గండవరం గ్రామపంచాయతీలో శుక్రవారం రాష్ట్ర సివిల్ సప్లయ్ సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. సంవత్సరం రోజుల్లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వం పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో గండవరం దేవస్థానం చైర్మన్ ఆలం మాలకొండయ్య, ఇరిగేషన్ ప్రెసిడెంట్ కంచి ఈశ్వర్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ బ్రహ్మానంద రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర విజన్-2047 రూపకల్పన

ప్రజాశక్తి-కోవూరు

సమాజంలో సంపద సృష్టించి దాని ద్వారా పేదలకు సంపద లాభాలు అందించడమే స్వర్ణాంధ్ర విజన్-2047 లక్ష్యమని జిల్లా పరిషత్ సిఇఒ మోహన్‌రావు అన్నారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఆయన నియోజకవర్గానికి సంబంధించి విజన్-2047పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొన్నారు. విజన్ యాక్షన్ ప్లాన్ సభ్యులు ఎప్పటికప్పుడు డేటా సేకరిస్తూ స్వర్ణాంధ్ర విజన్ 2047కు అనుగుణంగా అభివృద్ధికి పాటు పడాలన్నారు. ఈ సందర్భంగా ఆయన విజన్ యాక్షన్ ప్లాన్ సభ్యులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీహరిరెడ్డి తదితరులున్నారు.



అల్లూరి సీతారామరాజు జయంతి

ప్రజాశక్తి-కోవూరు

స్థానిక సీతాపోలయ్య భవనంలో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సమాజంలో అసమానతలు లేకుండా అభివృద్ధికి బాటలు వేసిన నాడే అల్లూరి ఆశయాలు నెరవేరుతాయని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మూలె వెంగయ్య అన్నారు. అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గండవరపు బుజ్జయ్య, ఎస్కె బాబు, సుబ్బారావు, సురేష్, చాన్‌బాషా, పెద్దబ్బయ్య, కృష్ణయ్య, ముదివర్తి చిన్నమ్మ, షాన్‌బాషా, కామేశ్వరమ్మ, వెంకటేశ్వర్లు, శేషయ్య, విజయ్, చెరువు రైతులు పాల్గొన్నారు.